# సచివాలయం, రైతు భరోసా కేంద్రాల ఆకస్మిక తనిఖీ

- ఈ క్రాప్ బుకింగ్ నమోదు చేయండి
- ఇంటింటి ఓటర్ల జాబితా సవరణ పక్కాగా నిర్వహించండి
- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 26. మనం న్యూస్: రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులు వేసిన ప్రతి పంటను ఈ క్రాఫ్ బుకింగ్ చేయాలని గ్రామ వ్యవసాయ సేవకులను జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శనివారం నంద్యాల మండలం పెద్ద కొట్టాల గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, సచివాలయ కేంద్రాలను జిల్లా కలెక్టర్





ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్ర పరిధిలో ఎంత మంది రైతులు పంట సాగు చేసుకున్నారు. ప్రధానంగా ఏఏ పంటలు వేశారనే వివరాలను విలేజ్ అసిస్టెంట్‌ను ప్రశ్నించగా ఆర్బికె పరిధిలో 250 ఎకరాలకు గాను 150 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేసుకున్నారని కలెక్టర్ నివేదించారు. రసాయనక ఎరువులు, బయో పెస్టిసైడ్స్ తదితర ఫిర్యాదులపై కలెక్టర్ ఆరా తీశారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామ సచివాలయాన్ని సందర్శించి హాజరు పట్టికతో పాటు స్పందనకు సంబంధించిన రిజిస్టర్‌లను కలెక్టర్ పరిశీలించారు. బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) డేటాను పర్యవేక్షిస్తూ 54 మందికి బ్లాక్ టిక్ ఉండడానికి గల కారణాలేంటని వెల్ఫేర్ అసిస్టెంట్ ను ప్రశ్నించగా చైల్డ్



ఐడి లేని కారణంగా బ్లాక్ టిక్ ఉందని కలెక్టర్‌కు నివేదించారు. గుర్తించిన పిల్లలకు చైల్డ్ ఐడి ఎందుకు లేదని సిఆర్పి, ఎంఈఓ ను కలెక్టర్ ప్రశ్నించగా నీళ్లు నమలడంతో ఇద్దరిపై కలెక్టర్ సీరియస్ అవుతూ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతోపాటు వికలాంగత్వ పిల్లలను చైల్డ్ భవిత సెంటర్లలో చేర్పించాలన్న చేర్పించాలన్నారు. డ్రాప్ అవుట్స్ ను ఓపెన్ స్కూల్స్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలో కూడా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి ఓటరు జాబితా పరిశీలనలో ఒక ఇంట్లో పది మంది ఓటర్ల కన్నా ఎక్కువ ఉన్న గహాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు.

## ప్రభుత్వం రైతు రుణ మాఫీ చేయాలి

- బీఎస్పీ పార్టీ డిమాండ్



జూపాడు బంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని బి.ఎస్.పి పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఎల్ స్వాములు మండల నాయకులు రాజు శాలిబషా లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామలోని మొక్కజొన్న పంటను పరిశీలిస్తూ స్వాములు మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సరైన వర్షాలు పడకపోవడంతో పంటలు ఎండిపోతూ రైతన్నలు అల్లాడిపోతుంటే మరొకవైపు రైతులకు అందించే విద్యుత్ కోతలతో ఇబ్బందులకు గురి చేయడంతో రైతులను ఆదుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండడం సిగ్గుచేటని విమర్శించారు రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో వర్షాధారం పై రైతులు పంటలు సాగు చేసుకుంటే కొంతమంది రైతులు బోరు బావుల కింద సాగు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు ఒకవైపు వర్షాలు సమద్ధిగా పడకపోవడం వల్ల వర్షాధారంపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోయారని మరోవైపు వేసవి కాలాన్ని తలపించే ఎండలతో బోరు బావుల్లో నీరు ఇంకిపోవడం జరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని పంటలుఎండిపోయి రైతన్నలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని రైతులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేదంటే రైతులను సమీకరించి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతులు ఏవులయ్య లక్ష్మన్న రాజేష్ రాజు తదితరులు పాల్గొన్నారు

## మదర్ థెరిసా సేవలు మరువలేనివి

- మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్



కర్నూలు ఆగస్టు 26. మనం న్యూస్ : నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా సేవలు మరువలేనివని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. మదర్ తెరిసా 113వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, ఈ రోజు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి టీజీ వెంకటేష్ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేజేఆర్ ఎ డ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ఆ. ద్వర్యంలో ఏర్పా టుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ. దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారత దేశంలో ఎటువంటి సౌకర్యాలులేని సమయంలో ప్రజలకు విద్య, వైద్యం అందించేందుకు మదర్ తెరిసా ఎంతగానో కషి చేసిందని అన్నారు. మదర్ తెరిసా జయంతి సందర్భంగా రక్తదాన శిబి రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడంవల్ల మదర్ తెరిసా చేసిన టువంటి సేవలు ప్రజల్లోకి వెళ్లి, ప్రతి ఒక్కరూ ఏదో ఒక సేవచేయాలి అన్న భావన నెలకొల్పుతోందని టీజీ అన్నారు.ఈ కార్యక్రమంలో కేజే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను నిర్వహణ అభినందనీయం

- ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కేజె రెడ్డి
- జాతీయ క్రీడోత్సవ సంబరాలు



కర్నూలు, ఆగస్టు 26. మనం న్యూస్ : జిల్లా ఒలింపిక్స్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా అంతర్ పాఠశాలల హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. శనివారం స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన హాకీ ప్రారంభ కార్యక్రమంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కేజే.రెడ్డి పాల్గొని మాట్లాడారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల దేశదారుఢ్యంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొంది పెంపొందించుకోవచ్చ న్నారు. ఇలా నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, సంఘం కార్యదర్శి దాసరి సుధీర్, క్రీడా సంఘ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, గంగాధర్, నాగరత్నమయ్య, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. కేజీరెడ్డి హాకీస్టిక్ హిట్‌చేస్తూ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

## బాక్సింగ్ పోటీలను ప్రారంభించిన మేయర్

- జాతీయ క్రీడా దినోత్సవం సంబరాలు

కర్నూలు, ఆగస్టు 26. మనం న్యూస్ : స్థానిక స్పోర్ట్స్ అథారిటీ అవుట్డోర్ స్టేడియంలో శనివారం అంతర్ పాఠశాలల బాక్సింగ్ పోటీలను కర్నూలు నగర మేయర్ రామయ్య యాదవ్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడా దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పోటీలను నిర్వహించడం అభినందనీయమని నగర మేయర్ వ్యాఖ్యానించారు. క్రీడల సాధన ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా అవకాశాలను వినియోగించుకోవాలన్నారు. నిర్వాహకులు ఫయాజ్ అమ్మడ్ పోటీల ఆర్గనైజర్‌గా వ్యవకరించడం అభినందనీయమన్నారు.ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర కార్పొరేటర్ జ్వాల శ్వేతా రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ సీఈవో రమణ, హాకీ సంఘం కార్యదర్శి సుధీర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు, క్రీడా సంఘ ప్రతినిధులు గంగాధర్, షేక్షావలి, విజయ్ కుమార్, శ్రీనివాసులు, వికాస్ పాఠశాల కరస్పాండెంట్ ఏం బడేసహేబ్ తదితరులు పాల్గొన్నారు. అందరం బాక్సింగ్ పోటీలను మేయర్ లాంచనంగా ప్రారంభించారు.

## పశువుల యూనివర్సిటీలా మారిన ఉర్దూ యూనివర్సిటీ



కర్నూలు ఆగస్టు 26. మనం న్యూస్ : కర్నూలు శివారులో నిర్మాణంలో ఉన్న ఉర్దూ యూనివర్సిటీ పశువుల కోసం పెట్టిన యూనివ ర్సిటీలా తయారైందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ టిజి భరత్ అన్నారు. నగర శివారులోని ఉర్దూ యూనివర్సిటీని ఆయన పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ యూనివర్శిటీ నిర్మాణ పనులు జరగడం లేదన్నారు. ముస్లింల కోసం కర్నూల్లో ఉర్దూ యూనివర్శిటీ ఉండాలని గతంలో తనతండ్రి టిజి వెంకటేష్ మంత్రిగా ఉన్న సమయంలో పోరాడారని. అయితే రాష్ట్ర విభజ న జరగడం. ఆ తర్వాత తనతండ్రి తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి కర్నూలుకు ఉర్దూ యూనివర్శిటీ వచ్చేలా కషి చేశారన్నారు. 144 ఎకరాల్లో ఈ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తూ. అందుకోసం మొదటి విడత క్రింద రూ.18 కోట్లను చంద్రబాబు విడుదల చేశారన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆ నిధులను ఏంచేశారో, ఎలా ఖర్చు పెట్టారో తెలియదన్నారు. దాదాపు నాలుగున్నర సంవత్సరాల నుండి ఈ యూనివర్శిటీని పట్టించుకున్న నాథుడే లేడన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి యూనివర్సిటీ నిర్మాణం కోసం రూ. 45 కోట్లు కేటాయిస్తూ జీ.వో విడుదల చేసినా డబ్బులు ఇంకా మంజూరు కాలేదన్నారు. రాష్ట్రం మొత్తానికి కలిపి ఒకే ఒక్క ఉర్దూ యూనివర్శిటీ ఇదని. దీని విషయంలో ముస్లింలకు జరిగింది శూన్యమన్నారు. ముస్లింలు కూడా ఆలోచించాలని, ప్రజలను మోసం చేస్తూ మాయమాటలు చెప్పే వారిని ఎప్పటికీ నమ్మకండన్నారు. ప్రజల బాగు కోసం పోరాడే లీడర్ ఎవరో, ఎలాంటి ప్రభుత్వం ఉండాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ముస్లింలకు టిడిపి ప్రభుత్వంలో జరిగిన మేలు. ఇంకే ప్రభుత్వంలో జరగలేదన్నారు. ఎంతో ముఖ్యమైన ఈ యూనివర్సిటీ రాత్రి సమయంలో పశువులు నివాసం ఉండేలా తయారైందని ఇక్కడ ఉన్న స్థానికులు చెప్పడం బాధాకరమన్నారు. అంతేకాకుండా ఇప్పుడు తాత్కాలికంగా అద్దె భవనంలో నడిపిస్తున్న యూనివర్సిటీకి అద్దె చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అద్దె భవనాలకు నిధులు చెల్లించాలని, ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణానికి నిధులు వెంటనే మంజూరు చేసి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భరత్ కోరారు. ఇక్కడ యూనివర్శిటీ నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మంచి వాతావరణంలో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇక గత ఎన్నికల్లో తన తండ్రి గెలిచి ఉంటే ముస్లింలకు ఎంతో ముఖ్యమైన హజ్ హౌస్ కర్నూల్లో ఉండేదని. ఇప్పుడది కడపకు వెళ్లినా ఉపయోగంలో లేదని తెలిసిందన్నారు. ఈ విషయాలపై ముస్లిం సోదర సోదరీమణులు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ మైనారిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మన్సూర్ ఆలీఖాన్, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జహంగీర్ బాషా, మహిళా విభాగం పార్లమెంట్ అధ్యక్షురాలు ముంతాజ్, నేతలు ఇబ్రహీం, మెహబూబ్ బాషా, నాయీమ్, గౌస్, రజాక్, రమీజ్, జియా, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు స్థానం కల్పించిన సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

- కీలక పాత్ర వహించిన ఉపముఖ్యమంత్రి పిడికి రాజన్న దొర గారికి కతజ్ఞతలు
- స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్న టీ ఎస్ ఎఫ్ నేతలు
- గిరిజనులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి సామజిక న్యాయం పాటించారు
- టీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప




కర్నూలు ఆగస్టు 26మనం న్యూస్ : ఉపముఖ్యమంత్రిగిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్న దొర కషితో టీటీడీ చరిత్రలోనే మొదటి సారిగా టీటీడీ పాలకమండలిలో గిరిజనులకు అవకాశం దక్కింది అని టీ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చంద్రప్ప అన్నారు, ఈ సందర్భంగా టీటీడీ పాల కమండలిలో గిరిజనులకు స్థానం కల్పించడం పై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అదేవిదంగా శనివారం కర్నూలు నగరంలోని స్థానిక బిర్లా గేట్, జ్యోతిరావు పూలే విగ్రహం ఎదుట స్వీట్లు పంచి సంబరాలు చేసి అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి పిడికి రాజన్న దొర్లకు కతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్)రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చం ద్రప్ప మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి /గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడికి రాజన్నదొర కషితో టీటీడీ పాలకమండలి చరిత్రలోనే మొట్టమొదటి సారి గిరిజనులకు స్థానం కల్పించారని అన్నారు.ఎన్నో ఏళ్లుగా టీటీడీ పాలకమండలిలో గిరిజనులకు స్థానం కల్పించాలని గిరిజన సంఘాలు కోరుతున్నప్పటికి గత ప్రభుత్వాలు గిరిజనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మోసము చేసారన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని నామినేటెడ్ పదవుల్లో గిరిజనులకు పదవులు ఇచ్చి గిరిజనుల కు సామాజికన్యాయం చేసారన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కతజ్ఞత తెలిపారు.భవిష్యత్తు లో కూడా మరిన్ని నామినేటెడ్ పదవులు గిరిజనులకు ఇవ్వాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ నాయకులు గౌతమ్,విద్యార్తి నాయకులు మధుకష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో రాష్ట్రస్థాయి రైతు సదస్సు జయప్రదం చేయండి



జూపాడుబంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): జూపాడుబంగ్లా మండలంలోని కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన కరువు పీడిత రాయలసీమ పట్ల వైసిపి,బిజెపి వైఖరిని నిరసిస్తూ రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయాలని నికరజలాలు కేటాయించాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదీన నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి రైతు సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మండ్లెం రైతులతో కలిసి సదస్సు కరపత్రాలు విడుదల చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి అన్న నినాదంతో ఆగస్టు 17 నుండి ప్రారంభమైన సిపిఐ రాష్ట్ర బస్సు యాత్రలో భాగంగా రాయలసీమ నీటిపారుదల ప్రాజెక్టులపై సెప్టెంబర్ ఒకటవ తేదీన నంద్యాలలో రాష్ట్రస్థాయి సదస్సు జరుగుతున్నదని నిత్యం కరువుతో తల్లఢిల్లుతున్న రాయలసీమ ప్రాంతంలో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాయలసీమ ప్రాజెక్టులు పూర్తి చేయకపోగా కేంద్రంలో ఉన్న బిజెపి రాయలసీమ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న పల్లెత్తు మాట కూడా మాట్లాడకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం రాయలసీమ ప్రయోజనాలను తాకట్టు పెట్టాడని వారు విమర్శించారు. రాయలసీమ రైతాంగానికి సాగునీరు లేకపోవడం వల్ల రైతులు గ్రామాలు విడిచి వ్యవసాయ కూలీలుగా మారి వలసలు పోతున్నారని చేసిన అప్పులు తీర్చలేక అధిక వడ్డీ వ్యాపారుల వేధింపులు భరించలేక అవమానంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని రాయలసీమకు పశ్చిమాన తుంగభద్ర ఉత్తరాన కష్ణమ్మ పరవలతో పారుతుంటే కళ్ళారా చూస్తూ నీటిని వినియోగించ లేని స్థితిలో ఈ ప్రాంత రైతాంగం ఉన్నారన్నారు. కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలు అనుమతులులేని అక్రమ ప్రాజెక్టులు నిర్మిస్తూ నీటిని దోచుకుంటుంటే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి చూస్తూ చూడనట్లు వ్యవహరిస్తూ శ్రీశైలం నుండి రావాల్సిన నికర జలాలు కూడా ఉపయోగించే పరిస్థితి లేదన్నారు.మిగులు జలాలు అందుతాయి అన్న గ్యారెంటీ లేని పరిస్థితుల్లో ఈ పాలకులు ఉన్నారని ఈ ప్రాంత త్రాగునీటి అవసరాలకు తగ్గట్టు ప్రాజెక్టులు లేకపోవడం, రాయలసీమ ప్రజల చిరకాల ఆకాంక్ష సిద్దేశ్వరం అలుగు గుండ్రేవుల నిర్మాణానికి నోచుకోవడం లేదని వారు విమర్శించారు. రాయలసీమను కరువు శాశ్వతంగా పోవాలంటే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ నిర్వహించే ఈ సదస్సులో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సురేష్, ప్రసాదు రైతులు నాగన్న నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

జూపాడుబంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): మండల పరిధిలోని జీవనజ్యోతి మహిళా మండలి సమైక్య నందు ఏపీఎం అంబమ్మ మదర్ తెరీసా 113 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఈరోజు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ దేశానికి సేవలు చేసిన వారిని సందర్భానుసారంగా స్మరిం చుకోవాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు భారతదేశంలో ఎటువంటి సౌకర్యాలులేని సమయంలో ప్రజలకు విద్య వైద్యం అందించేందుకు మదర్ తెరిసా ఎంతగానో కషి చేసిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీఎన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు వివోఏలు గ్రామ సంఘాల ఓబీలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



హోళగుంద, ఆగస్టు 26, మనం న్యూస్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మేజర్ గ్రామపంచాయతీ నందు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దష్టి సారించి చర్యలు తీసుకుంటున్నామని పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయానికి చెందిన రెండు ట్రాక్టర్ వాహనాలను పెట్టి స్వీపర్ల ద్వారా డ్రైనేజీల మురికి మరియు చెత్తను తరలించడం జరుగుతోందని అన్నారు. గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి,పొడి చెత్తను పంచాయతీ వాహనాల్లో వేసి,తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అని, తద్వారా ప్రజలు ముఖ్యంగా పిల్లలు మరియు వద్ధులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు.


## కుష్టురోగులకు నూతన వస్త్రాలు పంపిణీ



నంద్యాల ప్రతినిధి. ఆగస్ట్ 26. మనం న్యూస్: భాను రూరల్ అండ్ అర్బన్ రిసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్తాపకుడు లయన్ ధనాల రవికాంత్ బా బు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి, సందర్భంగా ఆదర్శనగర్‌లో నివసిస్తున్న కుష్టు రోగులకు నూతన వస్త్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించాము. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅ తిథిగా వై. సంధ్య రెడ్డి పాల్గొని వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ఆర్ధిక సహాయం దేవరగుట్టు మాబు బాష, యం.యం. నిజాము ద్దీన్, యం. విజయకుమారి, జంగం భా రతి, వి.పద్మావతి కే. ప్రభావతి (బాపూజీ నగర్ హిందూపూర్) జి.సునీత (హిందూపూర్) దేవి (హిందూపూర్) అభినందించారు. భాను సొసైటీ వ్యవస్థాపకుడు రవి కాంత్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి సహాయం అందిస్తే ఇలాంటి సేవ కార్యక్రమాలు అనేకం చేయడానికి భాను సంస్థ ముం దు ఉంటుంది అని అన్నారు. ఈ కార్య క్రమం భాను సొసైటీ సభ్యులు ధనాల సుమ, ధనాల శ్వేత, వాసు (రెగార్డ్) దైవజనులు ప్రసంగి, జోయల్, తదితరులు పాల్గొన్నారు .

## రోడ్లపై మురికి నీరు

- అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదు



జూపాడుబంగ్లా, ఆగస్టు 26. (మనం న్యూస్): మండల పరిధిలోని పారుమంచాల గ్రామంలో ఎస్సీ కాలనీ యందు సిసి రోడ్లు ఉన్న కాలువలు లేక రోడ్లపై మురికి నీరు నిల్వచేరి మురుగుగా మారి పిల్లలకు పెద్దలకు విష జ్వరాలు వాంతులు బేదులు అవుతున్నా యని ఆ కాలనీలోనీ ఎస్సీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎంతోమంది అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఆ కాలనీవాసులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ఇకనైనా స్పందించి ఆ కాలనీలో మురికి నీరు నిలువ కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోగ్యంగా ఉండేటట్టు చూడాలని ఆ కాల నీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గడ్డికోత మిషన్ విరాళం



మహానంది, ఆగస్టు 26, మనం న్యూస్: మహానంది పుణ్యక్షేత్రం పరిధిలో గడ్డిని తొలగించేందుకు కోత మిషన్‌ను భక్తుడు విరాళంగా అందజేసినట్లు ఈ ఓ చంద్ర శేఖర రెడ్డి తెలిపారు. శనివారం గోపవ రం గ్రామానికి చెందిన బాలవెంకట రెడ్డి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి 9వేల రూపాయల విలువ చేసే గడ్డికోత మిషన్‌ను అందజేయ డం జరిగింది. ఈ సందర్భంగా దాతను వేదపండితులు శాంతారాం బాట్ వేద మంత్రోత్సరన మధ్య కండువాతో సన్మానించి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు.

